క్లుప్తంగా

'దళిత బంధు'ను సద్వినియోగం చేసుకోండి



చిరునోములలో సర్వే నిర్వహిస్తున్న దృశ్యం

బోనకల్: దళిత బంధు పథకాన్ని సద్విని యోగం చేసుకోవాలని జెడ్పీసీఈఓ వీవీ అప్పారావు అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం దళితబంధు సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వేలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సర్వే చేసే సందర్భంలో లబ్ధిదారులు ఏ యూనిట్‌ను ఎంపిక చేసుకుంటున్నారు.. అనే విషయాన్ని అడిగి తెలుసుకోని వారికి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు సుమ, అశోక్, పున్నం చందర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

'ఫ్రీ మీల్స్ ఆన్ వీల్స్' ప్రారంభం



ప్రోగ్రాంను ప్రారంభిస్తున్న సీఐ మోహన్‌బాబు

సత్తుపల్లిటౌన్: ఫ్రీ మీల్స్ ఆన్ వీల్స్ ప్రోగ్రాంలో భాగంగా 100వ రోజు సత్తుపల్లి బస్టాండ్ సెంటర్‌లో పేదలకు, ప్రభుత్వాస్పత్రి ప్రాంగణంలో రోగులకు, సహాయకులకు, డయాలసిస్ పేషెంట్లకు, భవన నిర్మాణ కార్మికులు, పాతసెంట్‌లోని నిరుపేదలకు ఆదివారం 250మందికి అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని సీఐ మోహన్‌బాబు ప్రారంభించి క్లబ్ సభ్యులను ప్రశంసించారు. కార్యక్రమంలో పీఎస్‌టీలు కృష్ణయ్య, రమేష్, శ్రీనివాసరావు, ప్రభాకర్‌రెడ్డి, కృష్ణారావు, ప్రభాకర్‌రావు, గుప్తా, అప్పారావు, సోమిరెడ్డి, గోపాలరావు, రవి, దామోదర్‌రెడ్డి, సత్యనారాయణ, హరిబాబు, సత్యప్రసాద్, రమేష్‌రెడ్డి, రాజేశ్వరరావు, నర్సింహారావు, పద్మిని, రమా, సరస్వతి, జయ పాల్గొన్నారు.

గిరిజన బంధు ఏమాయె?

కల్లూరురూరల్: గిరిజనబంధు ఇవ్వకుంటే బీఆర్‌ఎస్‌ను ఓడిస్తామని ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు దశరథ్ నాయక్ హెచ్చరించారు. ఆదివారం చంద్యానాయక్ తండాలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అక్టోబర్ 2న ఖమ్మంజిల్లా పర్యటనకు వచ్చిన ఐటీశాఖ మంత్రి కేటీఆర్ ప్రతీ దళితుడికి దళితబంధు ఇస్తానని ప్రకటించారని అన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు నందునాయక్, రవినాయక్, బాలు నాయక్, వీరునాయక్, నాగరాజు, శంకర్ నాయక్, కుమార్ నాయక్, మున్నానాయక్, మోహన్‌నాయక్, గోపినాయక్ పాల్గొన్నారు.

ఒకే వేదికపై నాలుగు తరాలు

బోనకల్: మండలంలోని చిరునోముల గ్రామంలో కిన్నెర కుటుంబం వారు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఒకే వేదికపై నాలుగు తరాలకు చెందిన పెద్దలు, కుటుంబ సభ్యులు వచ్చి యోగక్షేమాలు తెలుసుకొని ఆత్మీయంగా పలకరించుకున్నారు. కిన్నెర బుచ్చయ్య, కిన్నెర నానయ్య, కిన్నెర పెద్ద వెంకయ్యలకు చెందిన మూడు తరాల వారు శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, కుటుంబరావు, భూపాల్‌రావు, అభిషేక్, నాలుగో తరానికి చెందిన 50 మంది ఒకే వేదికను పంచుకోవడం విశేషం. అనంతరం అందరు కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.

రేషన్ బియ్యం పట్టివేత

సత్తుపల్లి: గంగారంలోని ఓ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉన్న 8 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టణ సీఐ మోహన్‌బాబు శనివారం అర్ధరాత్రి తనిఖీచేసి పట్టుకున్నారు. రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లయ్ అధికారులకు అప్పగిస్తున్నట్లు సీఐ మోహన్‌బాబు ఆదివారం తెలిపారు.

వ్యక్తిపై కేసు నమోదు

వేంసూరు: మండలంలోని మర్లపాడు గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్నారని మల్లెల్లి అబ్బుతరావుపై ఆదివారం ఎస్సై వీర ప్రసాద్ కేసు నమోదు చేశారు.

ఇరువురిపై..

చింతకాని: మండలంలోని నాగులవంచ గ్రామంలో అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్న బెల్టు షాపులపై ఆదివారం పోలీసులు దాడి చేశారు. షాపుల్లో అక్రమంగా నిల్వ చేసి ఉన్న మద్యం సీసాలను సీజ్ చేశారు. బెల్టు షాపులను నిర్వహిస్తున్న లక్ష్మయ్య, రమేష్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజేందర్ తెలిపారు.

ఆత్మగౌరవ సభకు తరలిన ముదిరాజ్‌లు

కారేపల్లి: సికింద్రాబాద్ ఫెవిలియన్ గ్రౌండ్లో జరిగే ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభకు కారేపల్లి నుంచి ముదిరాజ్ సోదరులు ఆదివారం సికింద్రాబాద్‌కు వాహనాల్లో తరలివెళ్లారు. ఈ సందర్భంగా.. కారేపల్లిలో ర్యాలీ నిర్వహించారు. ముదిరాజ్‌ల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినదించారు. కార్యక్రమంలో తురక నారాయణ, రాంబాబు, బోళ్ల రామస్వామి, రవి, కొమరయ్య, శ్రీనివాసరావు, సంపత్, సాంబ, కోటయ్య, లక్ష్మయ్య, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో ముందడుగు

- పల్లె ప్రగతితో సమస్యలు దూరం
- మౌలిక సదుపాయాల కల్పనలో మేటి
- అన్ని రకాల అభివృద్ధి పనులు పూర్తి చేసుకున్న చెన్నూరు పంచాయతీ



నూతన గ్రామ పంచాయతీ కార్యాలయం



నూతనంగా నిర్మించిన సహకార సంఘ భవనం

కల్లూరురూరల్: అభివృద్ధిలో వెనకబడి ఉన్న గ్రామం ప్రస్తుతం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుంది. పెద్ద పంచాయతీ అయినా ప్రగతిలో దూసుకుపోతుంది. ఇందుకు కల్లూరు మండలంలోని చెన్నూరు గ్రామ పంచాయతీ నిదర్శనంగా నిలుస్తుంది. మండల కేంద్రానికి కావాల్సిన అన్ని హంగులు సమకూరుతున్నాయి. గతేడాది చెన్నూరు మండల కేంద్రంగా కార్యరూపం దాల్చలేదు. అలాంటిది ప్రస్తుతం కల్లూరు మండలంలోనే పెద్ద పంచాయతీగా కొనసాగుతుంది. ఈ పంచాయతీలో ప్రజలకు అవసరమైన తాగునీరు, విద్య, వైద్యం, నూతన గ్రామ పంచాయతీ కార్యాలయం, సొసైటీ కార్యాలయం, గోదాము ఇలా అనేక రకాల అభివృద్ధి పనులను ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య చొరవతో చేపట్టారు. గత నాలుగున్నర సంవత్సర కాలంలో సర్పంచ్ పాలెపు లక్ష్మీకాంతమ్మ పర్యవేక్షణలో సొసైటీ చైర్మన్ పాలెపు రామారావు సహకారంతో ఈ పంచాయతీలో అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తి అవుతున్నాయి.

గ్రామాలకు అనుసంధానంగా రహదారుల నిర్మాణం..

చెన్నూరు పంచాయతీ నుంచి అనేక గ్రామాలకు అనుసంధానంగా రూ.20 కోట్ల వ్యయంతో రహదారుల నిర్మాణం చేపట్టారు. చెన్నూరు నుంచి రంగాపురం వరకు రూ.6 కోట్లతో బీటీ రహదారి, చెన్నూరు నుంచి ఎర్రబోయినపల్లి వరకు మరో రూ.6 కోట్ల వ్యయంతో రహదారి నిర్మాణం, రావికంపాడు నుంచి వెన్నవల్లి వరకు రూ.2.75 కోట్లతో బీటీరోడ్ నిర్మించారు. దీంతో అనేక గ్రామాలకు చెన్నూరుకు అనుసంధానం ఏర్పడింది. అదే విధంగా రూ.2 కోట్ల వ్యయంతో అంతర్గత రోడ్ల నిర్మాణం చేపట్టారు.

చెన్నూరులో మౌలిక సదుపాయాలు..

చెన్నూరులో రూ.80 లక్షల వ్యయంతో సొసైటీ కార్యాలయం నిర్మించారు. దీంతో ఈ ప్రాంత రైతులకు రుణాలకు సంబంధించి సౌకర్యం కలిగినట్లైంది. దళిత కాలనీలో రూ.50 లక్షల అంచనాలతో రెండు కమ్యూనిటీ భవనాలు, రూ.25 లక్షల వ్యయంతో మరో కమ్యూనిటీ భవనం, రూ.30 లక్షలతో గోదాము నిర్మాణం, రూ.25 లక్షల వ్యయంతో నూతన పంచాయతీ కార్యాలయ భవనం, రూ.16 లక్షలతో 16 పడకల ప్రభుత్వ ఆస్పత్రి, రూ.20 లక్షల అంచనాలతో వైకుంఠథామం, డంపింగ్ యార్డ్, పల్లెప్రకృతి వనం నర్సరీలను ఏర్పాటు చేశారు. రూ.60 లక్షల వ్యయంతో రక్షిత తాగునీటి పథకాలు ఏర్పాటు చేసి ఇంటింటికీ అందిస్తున్నారు. మన ఊరు – మన బడి పథకంలో రూ.20 లక్షల వ్యయంతో ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దారు.

ఎమ్మెల్యే సహకారంతోనే..



శాసన సభ్యుడు సండ్ర వెంకటవీరయ్య సహకారంతో చెన్నూరు పంచాయతీని అభివృద్ధి పథంలో అగ్రగామిగా చేశాం. పంచాయతీలో అన్ని మౌలిక సదుపాయాల ఏర్పాటుకు ఎమ్మెల్యే సహకారం అందించారు. పాలకవర్గ సభ్యుల సహకారంతో గ్రామంలో ఎలాంటి సమస్యలు లేకుండా పాలన సాగిస్తున్నాం.

– పాలెపు లక్ష్మీకాంతమ్మ, సర్పంచ్, చెన్నూరు

ఆదర్శంగా అభివృద్ధి చేస్తున్నాం..



కల్లూరు మండలంలో చెన్నూరు పంచాయతీని అభివృద్ధిలో ఆదర్శంగా ఉంచాం. ప్రజలకు అవసరమైన అన్ని సదుపాయాలు పూర్తి స్థాయిలో కల్పించాం. ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అందించిన సహకారంతో ప్రజలకు మరిన్ని సేవలు కల్పించేందుకు ముందుకు సాగుతున్నాం.

– పాలెపు రామారావు, పంచాయతీ గౌరవ సలహాదారుడు, చెన్నూరు

అన్ని వర్గాల సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం



వైరా: బీసీబంధు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే రాములునాయక్

వైరా: రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యమని ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ అన్నారు. ఆదివారం వైరాలో నియోజకవర్గ వ్యాప్తంగా బీసీ, మైనార్టీ, గృహలక్ష్మి పథకాల లబ్ధిదారులకు చెక్కులు, అనుమతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 9 ఏళ్ల పాలనలో ఎవరూ ఊహించని పథకాలను ప్రవేశ పెట్టి సీఎం కేసీఆర్ తన మంచితనాన్ని చాటుకున్నారని అన్నారు. ప్రస్తుతం ఉన్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ కేసీఆరే సీఎం కావాలని పేర్కొన్నారు. అనంతరం బీసీ బంధు 204 మందికి, మైనార్టీ బంధు 20 మందికి, గృహలక్ష్మి పట్టాలు 2,206 మందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వైరా కొణిజర్ల జూలూరుపాడు జెడ్పీటీసీలు కనకదుర్గ, కవిత, సోని, వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ సీతారాములు, ఎంపీపీ వేల్పుల పావని, బీసీ అభివృద్ధి అధికారి జ్యోతి, కమిషనర్ పఠాని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు ఆదరించాలి

తల్లాడ: గ్రామాల్లో ఎవరైతే అభివృద్ధి చేస్తారో వారిని ప్రజలు ఆదరించాలనీ డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు అన్నారు. శనివారం రాత్రి తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో మహాలక్ష్మి కల్యాణ మండపంలో దొడ్డా కృష్ణయ్య 30వ వర్ధంతి సభలో రాయల మాట్లాడుతూ.. ప్రస్తుత ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు. ఆయన తండ్రి దొడ్డా నారాయణ, అన్న దొడ్డా కృష్ణయ్య ఆధ్వర్యంలో గ్రామాన్ని అభివృద్ధి చేశారన్నారు. కొందరు గూండాలు కృష్ణయ్యను ఓర్వలేకనే 30 ఏళ్ల క్రితం హత్య చేశారని, అయినా కృష్ణయ్య ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడుగా మిగిలి ఉన్నాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, వైరా ఎంఏసీ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు, శీలం కోటారెడ్డి, కోసూరి వెంకటనరసింహారావు, దొడ్డా శ్రీను, మారెళ్ల దేవేందర్, సాందీపులు, పేరసాని వెంకటయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీసీఎంఎస్ చైర్మన్ శేషగిరిరావు

దేశవ్యాప్త ఆందోళనలను జయప్రదం చేయాలి

మధిర: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని రక్షించుకునేందుకు ఈ నెల 11న దేశవ్యాప్తంగా మండల కేంద్రాల్లో నిర్వహించే ఆందోళనలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తెల్లప్రోలు రాధాకృష్ణ తెలిపారు. మధిరలోని బోడేపూడి భవన్‌లో ఆదివారం మధిర పట్టణ వ్యవసాయ కార్మిక సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా పనిచేస్తున్న 15 కోట్ల కుటుంబాల్లోని జాబ్ కార్డులకు నగదు రహిత చెల్లింపుల పేరుతో కూలీల బ్యాంక్ ఖాతాలు, ఆధార్‌కార్డు, జాబ్‌కార్డులను అనుసంధానం చేయిస్తుందన్నారు. ఉపాధిహామీ పథకం చట్టాన్ని రక్షించుకునేందుకు చేపట్టే ఆందోళన కార్యక్రమంలో కూలీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శివయ్య, షేక్ సిద్దవలి, మదార్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కార్యదర్శి రాధాకృష్ణ

ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలి



కారేపల్లిలో దీక్ష చేస్తున్న ఆశా, మధ్యాహ్న భోజన వర్కర్లు

కారేపల్లి: ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరిని విడనాడాలని, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన వర్కర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆశా, మధ్యాహ్న భోజన వర్కర్ల యూనియన్ నాయకురాళ్లు వాంకుడోత్ కమల, జంగా కల్యాణి, మేదరి మంగతాయిలు అన్నారు. కారేపల్లి హైస్కూల్ ముందు చేపట్టిన ఆశా కార్యకర్తల దీక్షలు 14 రోజులకు, మధ్యాహ్న భోజన వర్కర్లు చేపట్టిన దీక్షలు 11 రోజులకు ఆదివారం చేరుకున్నాయి. ఈ కార్యక్రమంలో సుజాత, సరస్వతి, తార, కృష్ణమ్మ, దేవి, విక్టోరియా, నరసమ్మ, నాగమణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న వర్కర్ల వంటావార్పు..

కొణిజర్ల: తమ సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజనవర్కర్లు ఆదివారం సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వంట వార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్యాణం వెంకటేశ్వరరావు మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు రామారావు, వెంకటేశ్వర్లు, మధ్యాహ్న భోజన వర్కర్లు పద్మ, తిరపతమ్మ, మరియమ్మ సత్యవతి, సైదమ్మ, గంగ, జీజా, వెంకటమ్మ పాల్గొన్నారు.

ఆశావర్కర్ల..

ఏన్కూరు: ఆశావర్కర్ల సమ్మెలో భాగంగా 14వ రోజు ఆశావర్కర్లు వంటావార్పు కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ.. ఆశాల సమస్యలు పరిష్కరించకపోతే ప్రభుత్వాని తగిన బుద్ధి చెబుతామన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు బానోత్ బాలాజి, డి.నాగేశ్వరరావు, ఏర్పుల రాములు, అమల తదితరులు పాల్గొన్నారు.

మండలంలో ఎంపీ నామా పర్యటన

మధిర: మండలంలోని ఖమ్మంపాడు, చిలకూరు గ్రామాల్లో ఎంపీ నామా నాగేశ్వరరావు ఆదివారం పర్యటించారు. సీసీ రోడ్లకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ఖమ్మంపాడు అభివృద్ధిలో ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఆ గ్రామ అభివృద్ధికి డీసీసీబీ వైస్ చైర్మన్ దొండపాడు వెంకటేశ్వరరావు కృషి మరువలేనిదని అన్నారు. ఆయన వెంట జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కరుణమ్మ సేవలు మరువలేనివి



కరుణమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర

మధిర: అనారోగ్యంతో మృతి చెందిన లింగాల కరుణమ్మ సేవలు మరువలేనివని ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ మాతృమూర్తి కరుణమ్మ సంస్మరణ సభను ఆదివారం మధిర మార్కెట్ యార్డులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పిల్లల పెంపకంలో, తోటి వారికి సాయం చేయటంలో కరుణమ్మను స్ఫూర్తిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బంధువులు, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

పసుపు బోర్డు ఏర్పాటు హామీపై హర్షం



మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ కార్యకర్తలు

వైరా: కేంద్ర ప్రభుత్వం పసుపు బోర్డు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినందుకు హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పిలుపు మేరకు వైరాలో బీజేపీ కార్యకర్తలు ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా శ్యాం రాథోడ్, గిరిజన మోర్చా రాష్ట్ర కన్వీనర్ కృష్ణ రాథోడ్, ఐటీ సెల్ కన్వీనర్ బీపీ నాయక్ లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ.. రాష్ట్రానికి గిరిజన యూనివర్సిటీ ప్రకటించిన పీఎం మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుక రావడానికి కార్యకర్తలు కంకణ బద్ధులై పని చేయాలన్నారు. బీజేపీ వైరా నియోజకవర్గ కన్వీనర్ నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు ఏలే భద్రయ్య, కోసూరి గోపాలకృష్ణ, తుప్పతి మల్లిఖార్జున్, సంతోష్, శ్రీనివాస్, వెంకటకృష్ణ, నరేష్, కల్యాణ్, నరసింహారావు పాల్గొన్నారు.

అర్హులందరికీ 'దళితబంధు' అందిస్తాం

సత్తుపల్లి: అర్హులందరికీ దళితబంధు పథకం అందిస్తామని.. సర్వే వేగంగా నడుస్తుందని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. సత్తుపల్లి మండలం బేతుపల్లి, తాళ్లమడ, కిష్టాపురం, చెరుకుపల్లి, కిష్టారం గ్రామాలలో రూ.11.58 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ ఐదేళ్లలో మీరు చెప్పిన ప్రతీ సమస్యను పరిష్కరించానన్నారు. దళితబంధుకు.. ఎన్నికల కోడ్‌కు సంబంధం లేదన్నారు. కిష్టారంలో సింగరేణి బ్లాస్టింగ్ బాధితులను ఆదుకోవటం నా బాధ్యతగా తీసుకుంటానని, బేతుపల్లి రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు ఇద్దరు కలెక్టర్లతో దీర్ఘకాలంగా ఉన్న సమస్యను పరిష్కరించామన్నారు. గొర్రెల కోసం డీడీలు కట్టిన యాదవల సమస్యలపై మంత్రి హరీష్‌రావు ఫోన్‌లో మాట్లాడారని.. ప్రతీ ఒక్కరికి పథకం అందించేలా చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డా హైమావతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, జెడ్పీటీసీ కె.రామారావు, దొడ్డా శంకర్‌రావు, బేతిని శ్రీనివాసరావు, చెట్టుమాల రేణుక, పాసెం ఈశ్వర్, పాలకుర్తి సునీత, రాజు, మందలపు ప్రభాకర్, తుంబూరు కృష్ణారెడ్డి, మందపాటి వెంకటరెడ్డి, మమిళ్లపల్లి కృష్ణయ్య, కిష్టారం ఓసీ పీఓ నర్సింహారావు పాల్గొన్నారు.



సత్తుపల్లి: సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

తల్లాడ: మండలంలో పలు అభివృద్ధి పనులకు గాను రూ.1.35 కోట్లతో సత్తుపల్లి ఎమ్మెల్యే వెంకటవీరయ్య ఆదివారం శంకుస్థాపన చేశారు. కేశవాపురం, నరసింహారావుపేట, గోపాలపేట, బాలపేట గ్రామాల్లో సీసీ రోడ్లు, కాజ్‌వే, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కేశవాపురం, కొడవటిమెట్ట గ్రామాల్లో పలు కుటుంబాలు సీపీఎం, కాంగ్రెస్‌ల నుంచి ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌ల చేరినట్లు ప్రకటించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాసరావు, ఎంఎంసీ వైస్ చైర్మన్ భద్రరాజు, తల్లాడ సొసైటీ అధ్యక్షుడు వీరోహన్‌రెడ్డి, సర్పంచులు అలేఖ్య, నిర్మల, వెంకటనరసింహారావు, మోహన్‌రావు, శ్రీనివాసరావు, అశోక్, దాసురావు, బాలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమం సాధ్యం



పాదయాత్ర నిర్వహిస్తున్న కొండూరు సుధాకర్, నాయకులు

పెనుబల్లి: కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు సంక్షేమం జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొండూరు సుధాకర్ అన్నారు. తల్లాడలో ప్రారంభమైన కాంగ్రెస్‌పార్టీ విజయ్ సంకల్ప పాదయాత్ర ఆదివారం పెనుబల్లికి చేరుకుంది. గ్రామస్తులు మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పథకాలను వివరించారు. ఈ పాదయాత్రలో కాంగ్రెస్ నాయకులు కీసర శ్రీనివాసరెడ్డి, యాసా వెంకటేశ్వరరావు, గూడూరు మాధవరెడ్డి, చిట్లూరి సత్యనారాయణరెడ్డి, వంగా దామోదర్, పిల్లి నవజీవన్, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కాటేపల్లి కిరణ్‌కుమార్, తుమ్మలపల్లి లక్ష్మణరావు, అవులూరి రామకృష్ణారెడ్డి, మనోహర్‌నాయుడు, ఉమామహేశ్వరరావు, సదానందరావు, కమలాకర్, రాజా, సురేష్, రమేష్, పూర్ణచంద్రారెడ్డి, మాదవరావు, శ్రీనివాసరావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



మధిర: పథకాలను వివరిస్తున్న కోట రాంబాబు



సత్తుపల్లిటౌన్: రాజీవ్‌నగర్ ప్రచారంలో పాల్గొన్న డాక్టర్ మట్టా రాగమయి, నాయకులు

మధిర/సత్తుపల్లిటౌన్/కల్లూరురూరల్: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే.. సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని ఆ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోట రాంబాబు, కాంగ్రెస్ నాయకురాలు మట్టా రగమయి, కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్ద బోయిన దుర్గా ప్రసాద్ అన్నారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచారంలో భాగంగా.. మధిరలోని వంగవీడు గ్రామంలో, సత్తుపల్లి పట్టణంలోని రాజీవ్‌నగర్ కాలనీలో, కల్లూరు మండలలోని బత్తులపల్లిలో ఆదివారం కాంగ్రెస్ గ్యారంటీ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలకు ప్రతి నెల రూ.2,500, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందించబడుతుందన్నారు. రైతు భరోసా కింద ప్రతి ఏటా రైతులు, కౌలు రైతులకు రూ.15వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు, వరి పంటకు రూ.500 బోనస్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఇళ్లు లేని పేదలకు ఇంటి స్థలంతో పాటు రూ.5లక్షలు అందించబడుతుందన్నారు. ప్రజలు బీఆర్‌ఎస్ ప్రభుత్వ మోసపూరితమాటలు నమ్మరని, కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు. ప్రజలందరూ కాంగ్రెస్ అభ్యర్థిని ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు, షరీఫుద్దీన్, రఫీ, చెన్నారావు, కమల్‌పాషా, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ కొండూరి కిరణ్, జిల్లెళ్ల కృష్ణారెడ్డి, కత్తి మాధవరెడ్డి, పొదిల వెంకటేశ్వర్లు, పోతురాజు నరేంద్ర, శీలం శ్రీనివాసరెడ్డి, బొడ్డు కృష్ణ, జీనుగు భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వితరణల వెల్లువ..

నిత్యావసర వస్తువులు పంపిణీ



నాగులవంచలో మాధవి కుటుంబానికి నిత్యావసరాలు అందిస్తున్న సభ్యులు

చింతకాని: మండలంలోని నాగులవంచ గ్రామంలో నిరుపేదలైన కంచర్ల మాధవి కుటుంబానికి 'ఆకలి అందరిది'అను గ్రూపు సభ్యులు ఆదివారం నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు ప్రతి ఒక్కరూ చేయూతను అందించాలని తెలిపారు. సామాజిక సేవతో సమాజాభివృద్ధి జరుగుతుందన్నారు. సేవా గుణాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు ఆలస్యం బసవయ్య, మండెపూడి మదన్, గ్రూపు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి బియ్యం వితరణ



బాధిత కుటుంబానికి బియ్యం అందజేస్తున్న గ్రామస్తులు

కారేపల్లి: మండలంలోని వెంకిట్యాతండా గ్రామానికి చెందిన గుగులోత్ లోక్యా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.. బాధిత నిరుపేద కుటుంబానికి గ్రామస్తులు 50 కేజీల బియ్యాన్ని వితరణగా ఆదివారం అందజేశారు. గ్రామస్తులు భగవాన్‌లాల్, శోభన్‌బాబు, శివలాల్, శివ పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో..

పెనుబల్లి: మండలంలోని వీయంబంజర్ ఎస్సీ కాలనీకి చెందిన నడ్డి సింహాచలం ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబానికి సప్తపది లయన్స్‌క్లబ్ సభ్యులు 50 కేజీల బియ్యాన్ని వితరణగా అందించారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ప్రసాద్, జయరాం, రామారావు, మస్తాన్ పాల్గొన్నారు.

వైద్య శిబిరం విజయవంతం

బోనకల్: మండల కేంద్రంలో బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో నిరుపేదలకు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ పవన్ మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని మేఘాశ్రీ ఆస్పటల్ సౌజన్యంతో క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తూము రోషన్‌కుమార్, యంగల ఆనందరావు, పవన్ పాల్గొన్నారు.

కార్మిక శాఖ ఆధ్వర్యంలో..

తల్లాడ: తల్లాడ రైతు వేదికలో ఆదివారం కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఖమ్మం నుంచి వైద్యులు వివిధ పరికరాలతో వచ్చి రక్త పరీక్ష, యూరిన్ పరీక్షతో పాటు 60 రకాల పరీక్షలకు శాంపిల్స్ తీసుకున్నారు. ఉచిత వైద్య శిబిరానికి తల్లాడ పరిసర గ్రామాల నుంచి విశేష స్పందన లభించింది. వందల సంఖ్యలో వచ్చి పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో వైద్యులు ప్రసాద్, ప్రవీణ్, సంపత్, అశోక్, రాజ్యలక్ష్మి, పద్మ, రాజేష్, అనీల్, సాయి, తేజ, గోపి, వాలంటీర్ పద్మ పాల్గొన్నారు.



తల్లాడ: వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది